# ఉభయ సంధ్యలు

సూరయ్య: అంతే. ఈ నిర్ణయానికి తిరుగు లేదు. ఇంతకంటే సులభమైనపద్ధతి కూడా లేదు. నాబాధలన్నీ యీ పూటతో అఖరయిపోతాయి. తండ్రిలేనిపిల్లలని, యే దయామయుడైనా ఆదరించవచ్చు. ఇప్పటికి రెండురోజులనుండీ ఆలోచిస్తున్నాను. నేను చనిపోవటంకంటే ఉత్తమమైనమార్గం తోచటంలేదు. ఇప్పుడందరూ నిద్రపోతున్నారు. ఈ చిటికెడువిషం నోటిలో వేసికొన్నానంటే...అంతా సమాప్తమవుతుంది. (గాద్గదికంగా) తండ్రీ, దేవదేవా! నన్నీ సంసారబాధలనుండి తప్పించుస్వామీ!

ధ్వని: (వికటమైన నవ్వు)

సూర: యెవరది...?...ఎవరక్కడ...? ...యెవ్వరూ పలకరేం...?...(మెల్లగా) అందరూ నిద్రపోయారనుకొన్నాను.

ధ్వని: నువ్వు పొగొట్టుకొన్నావే. తప్పేముంది...? నిజంగానే అందరూ నిద్రపోతున్నారు. నువ్వేమీ తప్పుగా ఊహించలేదు.

సూర: ఊహించాను. నిజంగానే నిద్రపోతుంటే, ఈ మేల్కొనివున్న నువ్వెవరు...? 'అందరూ' అన్నప్పుడు, ఆ అందరిలో నువ్వు ఒకడివికావా...?

ధ్వని: కాను.

సూర: అయినా యిబ్బందిలేదు. మీరు వెళ్ళిపోండి. అవతల నాకు చాలాపనివుంది.

ధ్వని: చావబోతూకూడా అబద్ధమాడతావేం...? నిజం చెప్పండి. అవతల మీకు నిజంగా చాలాపని వున్నదా...?

సూర: (ఆశ్చర్యంగా) ఏమిటీ? నేను చావబోతున్నానా? ఎవరు చెప్పారు నీకీ విషయం...? చావవలసిన అవసరం నాకేమీ లేదు. నేనెవరో తెలుసుకోకుండా మాట్లాడుతున్నారు. దయచేసి వెళ్ళండి. నాకు చాలాపని...

ధ్వని: మిమ్మల్ననుగురించి విన్నానుగాని, మిమ్మల్ని ఎప్పుడు చూడలేదు; కాని నన్ను మీరు బాగా యెరుగుదురు.

సూర: నేనా? మిమ్మల్నా? భలేవారండీ మీరు. మిమ్మల్ని చూస్తుంటే నాకు, నా యౌవనపు రోజులు జ్ఞాపకమొస్తున్నాయి. ఆ కాలంలో నేను కూడా - అచ్చం మీలాగానే మాట్లాడేవాణ్ణి.

ధ్వని: అట్లాగా....?

సూర: మెల్లిగాఅంటారేమిటి...? మీరు మళ్లేనే ఒకే మాటను అనేకసార్లు...

ధ్వని: అయితే, నన్ను మీరు గుర్తుపట్టే కారు. ఐనా మీదగ్గర దాపరికమేమిటి?... మీ అనుమానం నిజమే. నేను మీ యౌవనాన్నే! అప్పట్లో నన్ను...

**రావూరి భరద్వాజ**

సూర: సూర్యం అని పిలిచేవాళ్లు నన్ను. అవునా...?

సూర్యం: అవును. అందరూ 'సూర్యం'-'సూర్యం' అంటుంటే ఆ పేరుమీద నాకు చాలా అసహ్యమేసేది. కానీ, కమల— తన తీయని గొంతుతో 'సూర్యం' అని పిలిచిందాకా, ఆ పేరులోవున్న అందం నాకు స్ఫురించనేలేదు.

సూర: ఛస్! ఆ పేరు నాదగ్గర యెత్తకు. దాని ఊసు అంటే, నాకు అసహ్యమేస్తుంది. ఆ పేరుగల వాళ్లెవరు కనిపించినా చంపబుద్దేస్తుంది యీనాటికీ...

సూర్యం: (బాధగా) నీకూ నాకూ మధ్య యెంత వ్యత్యాసమున్నది...? కాలం ఎంత విరుద్ధ మనస్తత్వాలుగల వ్య లనుగా మనలను మార్చివేసింది. కమల! కమల!! నా జీవిత నందనోద్యానం సుగంధ సంభరితం చేసి, నన్ను, అనూహ్యానంద డోలికలలో ఊయ్యాల లూచింది.

సూర: అదంతా భ్రమ. ఓ అందమైన కల. నిద్ర మేలుకొన్నాను. కల కరిగిపోయింది. కఠినమైన జీవితం నన్నెదుర్కొన్నది. (నిట్టూర్చి) సూర్యం! అప్పుడే గనుక, నువ్వు కమలను ప్రేమించకుండా ఉన్నట్లయితే, నా బ్రతుకింత బ్రద్దలయ్యేది కాదు. నే నీవిధంగా ఆత్మహత్యకు సిద్ధపడేవాణ్ణి కాదు.

సూర్యం: ఆ విషయం కనుక్కుందామనే నేనూ వచ్చాను. నేననుకొనేవాణ్ణి గదా...ఈ ఆత్మహత్యలు ప్రపంచంలో యెందుకు జరుగుతున్నాయి...? జీవితంపట్ల, దానితోలూకు అనుభవాలపట్ల యీ మానవు లెందుకింత పిరికివాళ్ళయ్యారు...? అమూల్యమయిన జీవితాన్ని, యేవో బాధలున్నాయని ఊహించుకొని—

సూర: ఊహించుకొనటం కాదు. ఏవో బాధలు అనుభవించి...—

సూర్యం: (వినిపించుకోకుండా) చేజేతులా ధ్వంసం చేసుకొనేవారికంటే నీచులు, అధములు యింకెవరుంటారా అనుకొనేవాణ్ణి. అల్లాంటి నేను—

సూర: ఈనాడు, పరిస్థితులకు దాసుణ్ణయి, యింతకంటే వేరేమార్గం లేక, చివరకు చనిపోదామని నిశ్చయించుకొన్నాను.

సూర్యం: యెంత తప్పు...?

సూర: (గంభీరంగా) యెంతమాత్రం కాదు.

సూర్యం: ఆత్మహత్య దోషం కాదా...?

సూర: ఒకవేళ దోషమే అయితే, అది నాదికాదు. అంతకంటే మరొక దోవ లేకుండాచేసిన నా పరిస్థితులదే ఆ దోషమంతా. నాకూ జీవించాలనే ఉంది. జీవితాన్ని అనుభవించాలనీ వుంది.

సూర్యం: అబద్ధం. ఆ ఉద్దేశ్యమున్నవాడెవడూ చావును కోరడు. అందుకోసం శతవిధాల ప్రయత్నిస్తాడు.

సూర: అవునుగదా! ఇంత ప్రయత్నాన్నీ త్రోసిరాజని, నేను చావటానికి సిద్ధపడుతున్నానంటే, నేనెంత దారుణంగా కాలం వెళ్ళదీస్తున్నానో ఆలోచించవేం...?

సూర్యం: (అపహాస్యంగా నవ్వి) ఈ


**వీర్యస్తంభన రసాయనం :** శుక్రనష్టము నాపి మంచి బలం వీర్యవృద్ధి కల్గించును. డబ్బి రూ. 5/-

**గర్భ నిరోధిని :** యిటు మీదట గర్భం రాకుండా ఆపుటకు, లోపలికి సేవించే అతి నమ్మకమైన మందు. రూ. 10/-

**నపుంసక తైలం :** చిన్నదైన అంగ నరములు, తిర్గి యథాప్రకారమై పూర్తి సౌఖ్యమును రూ. 10/-

పై వాటికి ఖర్చులు రూ. 1-0-0 లు అగును. కావలసినచో ముందుగాపంపేది.

డాక్టర్ రత్నం సన్స్, మెడికల్ హాల్, ములకపేట బిల్డింగ్స్, హైద్రాబాద్.

నాదన కమలవింటే, నీ పిరికితనాన్ని అర్థ హేతుందుకో లేది.

సూర: ఆ పేరెత్తవద్దని యింతకు ముందే చెప్పాను. ఇంకోకసారి యెత్తావంటే...! ...అదేమిటి అలా వెళ్ళిపోతావేం.

సూర్యం: నే నెక్కడా అఘ్ఘైపోతుంట లేను.——

సూర: ఇదిగో రా! రా!

సూర్యం: కమలమీద నీకెంత కోప మెందుకు సూరయ్యా! ఆమె చేసిన తప్పేమిటి...? ప్రేమించటమా? ప్రేమించటమే మహాపరమయితే, తక్కిన నేరాలను మాపించటానికి భాషే లేదే...?

సూర: యౌవనోన్మాదం, కాముకత్వం, శరీరవాంఛ ప్రేమకాదు. అది పశుత్వం.

సూర్యం: ఇవన్నీ కాని ఆ ప్రేమకంటే నీ టన్నిటితో కూడిన ఆ పశుత్వమే నేను కోరుతాను.

సూర: ఈ భ్రమలో పడి, బంగారం వంటి మేనరికాన్ని కాదన్నావు. పెద్ద చదువులేదు. డబ్బులేదు. 'ప్రేమ, ప్రేమ' అంటూ బైరాగిలా తిరిగావు. నీపని పోయిగానే గడిపోయింది దానిఫలితం నేనిప్పుడు అనుభవిస్తున్నాను.

సూర్యం: అదృష్టవంతుడివి. ఆ జ్ఞాపకాలతో కలకాలం మధురంగా జీవించవచ్చు.

సూర: ఛీ ఛీ...యిప్పటికీ నీకు జ్ఞానం రాలేదు.

సూర్యం: ఏమాత్రం అవకాశం లభించినా, ఇప్పుడైనాసరే, కమలతో నేనా విధంగానే ప్రవర్తిస్తాను. ఎందుకో నీ ముసలి హృదయానికి తెలీదు. దానికి రసికతను గ్రహించే శక్తి నశించిపోయింది. త్యాగంలోని ఆనందమేమిటో...నీ వట్టి హృదయానికి యెంత బోధించినా అర్థంకాదు. ఒకనాడు——

* * *

కమల: సూర్యం! యెందుకలా దిగులుగా వున్నావ్...?

సూర్యం: ఏమీ లేదు.

కమల. విచారంగా యెవరైనా దిగులుగా వుంటారేమో నాకు తెలియదు.

సూర్యం: కారణం లేకపోలేదు కమలా...?

కమల: మరి - యేమీ లేదంటావేం...?

సూర్యం: ఉన్నా, అది నువ్వు పరిష్కరించేది కాదు గనుక, యేమీ లేదన్నాను.

కమల: అయితే, అది కారణం కాదు. సమస్యయి వుంటుంది.

సూర్యం: అదేమిటో? ... అట్లా యెందుకనుకొన్నావు కమలా...?

కమల: కారణం తెలుసుకోవటం. సమస్యను పరిష్కరిస్తాం. మీరు పరిష్కరి మున్నారు గనుక, అది సమస్యఅయి వుంటుం దనుకొన్నాను.

సూర్యం: నిజమే. నాకది సమస్యగానే వుంది. ఏమి చెయ్యటానికీ తోచటంలేదు.

కమల: అది రహస్యం కాకపోతే —

సూర్యం: ఒకరకంగా కాదు. చెప్పటానికి నాకే సిగ్గుగా వుంది. మరేంలేదు కమలా! మా నాన్న నాకు సంబంధం కుదిర్చాడుట. పెళ్లివారు గురువారం వస్తారుట. నన్ను చూడటానికి రమ్మని ఉత్తరం రాశాడు.

కమల: ఇందులో దిగులు పడవలసిన సమస్యంటూ యేముంది సూర్యం. నిక్షేపంగా వెళ్ళి చూసిరండి.

సూర్యం: వెళ్లటానికి కాదు. అక్కడికి వెళ్ళినతరువాత, నేను కాదనటం, వారు 'ఊ' అనటం...నానాగొడవలూ జరుగుతాయేమోనని భయపడుతున్నాను.

కమల: అందుకని మీరు వెళ్ళటం మానేస్తారా...?

సూర్యం: మానేద్దామనే అనుకొంటున్నాను.

కమల: కనీసం...

సూర్యం: (నవ్వుతూ) నీకోసమనే నేను వెళ్లటం మానేస్తున్నాను. కమలా నేను వాళ్లకునచ్చి, ఆపిల్ల నాకునచ్చి, పుట్టుక్కున లగ్నం స్థిరపడితే?

కమల: నిశ్చయమే అయితే, నేను చాలా సంతోషిస్తాను సూర్యం.

సూర్యం: నిజంగానే సంతోషిస్తావు అంటున్నావా కమలా...?

కమల: నే నెప్పుడైనా మీతో, అబద్ధమాడానా...?

సూర్యం: ఈ విషయం విని, ఆశ్చర్యపడతావనుకొన్నాను. ఆ పెళ్లిచూపులకు వెళ్లవద్దంటావనుకొన్నాను.

కమల: ఇంతకాలం పరిచయం వుండి కూడా - నన్నిట్లా అర్థం చేసుకొంటావా సూర్యం...?

సూర్యం: లేదు. ఇకముందైనా చేసుకోను. కానీ, నీలో యింతటి సహనం వుంటుందనికూడా నేను ఊహించలేదు.

కమల: నేను నిన్ను ప్రేమించినట్లే, మరొకరుకూడా నిన్ను ప్రేమించకూడదా సూర్యం...? నిజమైన ప్రేమలో అసూయకు చోటు వుండదు. ఎక్కడయితేనేం? నువ్వు సుఖపడటమే నాకు కావాలి. నువ్వా సంబంధం చేసుకొంటేనే గానీ, సుఖపడని పక్షాన, నిరభ్యంతరంగా చేసుకో...


హెకల్ బెరిబిన్

ఆంధ్ర గ్రంథమాల,

మద్రాసు-1



మలబద్ధకము

మిమ్ము క్రుంగదీయుచున్నదా?




బ్రూక్లాక్స్

సరిదిద్దును

GMA.20

# ★ ఉభయసంధ్యలు ★

సూర్యం: (గాద్గదికంగా) యింత మంచి దాన్ని, నిన్ను, కాదని—త్రోసిపుచ్చి, మరొకరిని పెళ్ళిచేసుకోలేను. భగవంతుడు కూడా మెచ్చడు.

కమల: మరి - యిలాగే వుండిపోతారా?

సూర్యం: ఓహో...కమలను చేసుకొంటాను.

కమల: థాంక్స్. కానీ, కమల ఓ కులం లేనిదని మీకు తెలియదనుకొంటాను.

సూర్యం: ఇంతకాలం పరిచయంలో— కనీసం ఈవిషయమున్నా తెలుసుకోలేనంత మందమతిని కాను. నాకోసం నువ్వంతటి త్యాగం...—

కమల: ఇందులో త్యాగమేముంది సూర్యం. అథవా వున్నా, అది మనకోసమే గానీ, మరొకడికోసం గాదు.

సూర్యం: నా విషయం మీ నాన్నగారికి తెలుసా...?

కమల: తెలియవలసిన అవసరంలేదు. ఇది నా స్వవిషయం. ఇందులో మా నాన్నగారి జోక్యమేమీ లేదు.

సూర్యం: ఆయన యిష్టానిష్టాలను కనుక్కోవద్దా...?

కమల: నా యిష్టాన్ని ఆయన గౌరవించనప్పుడు, ఆయనగారి యిష్టాన్ని నేను మట్టుకు యెందుకు గౌరవించాలి సూర్యం..?

సూర్యం: మరి పెద్దవాళ్ళని ఉన్నతరువాత...?

కమల: నాకోసం ఆయనగారే ఆలోచించి, నాకోసం ఆయనగారే భోజనం చేసి, ఆయనగారే గుడ్డకట్టుకొని, ఆయనగారే చదివేస్తే - యిక నేనెందుకు...? నేను యెక్కడ మిగులుతాను...?

సూర్యం: నీలాంటి అమూల్యరత్నాన్ని నేను పోగొట్టుకోలేను. ఈ ప్రపంచమంతా యేకమైకాదన్నా, నేను నిన్ను విడిచిపెట్టను కమలా! లోకంలో చాలామంది సూర్యములున్నాడు. కానీ, కమలమట్టుకు ఒక్కతే సుమా! నిన్ను నా హృదయంలో భద్రంగా దాచుకొంటాను - పద.

కమల: కృతజ్ఞురాలను సూర్యం.

* * *

సూర్యం: అన్నది. చాలామంది నన్ను గురించి దుష్ప్రచారంచేశారు. నాన్నగారికి ఉత్తరాలురాశారు. వాళ్ళధోరణిచూస్తుంటే, నేనేదో మహాపకారం వాళ్ళకు చేసినట్లుంది. కమల యీసంగతులేమీ పట్టించుకొనేదికాదు. ఎందుకైనా మంచిదని, నేనే బలవంతాన కమలతోసహా ఆ ఊరు వదిలేశాను. కొంతకాలంపాటు, జీవితాన్ని మహోజ్వలంగా అనుభవించాను. నా జీవితంలో యెక్కడైనా ఉత్తమాధ్యాయం ఉంటే, ఆ కొంతకాలమే. మిగతాది వట్టి పత్ర.

సూర: అని నువ్వనుకొంటున్నావు. కానీ, ఆ 'కొంతకాల'మే నా బ్రతుకును తునాతునకలు చేసింది. ఆ చరిత్ర అందరికీ తెలిసింది. మేనమామ పిల్లనివ్వనని తెగేసి చెప్పాడు. యాభైవేల రూపాయల ఆస్తి చేజారిపోయింది.

సూర్యం: అందుకు నువ్వు విచారిస్తున్నావనుకొంటున్నాను. నీ మాటలుబట్టి చూస్తుంటే - పెళ్ళి చేసుకోవటము నేది, పిల్లనుకాక, ఆ డబ్బునేనా అనిపిస్తుంది.

సూర: అంత డబ్బే వుంటే, నాకీ బాధలుండేవికావు. తెలుసా...?

సూర్యం: ఈ బాధలు పడటానికైనా నేను వొప్పుకొంటానుగాని, ఆ పిల్లను మట్టుకు పెళ్ళాడేందుకు ఒప్పుకోను. ఇష్టంలేని వివాహం చేసుకొని, సంసారం వెలగబెట్టటమంటే, యెంతదోషమైనా నీకు తెలిసినట్టు లేదు.

సూర: లక్షమంది దాన్ని అంగీకరిస్తారు.

సూర్యం: పదిలక్షలమంది అంగీకరించినా దోషం దోషమేకానీ, మరొకటికాదు. అంతమంది తప్పు అంటున్నారు గనుక ఒక ఒప్పు యెప్పుడూ తప్పుకాదు. తెలియక వాళ్లు అనవచ్చు. పదిమంది పిచ్చివాళ్ళు, సూర్యుడు చల్లగా వున్నాడంటే, నువ్వు వొప్పుకొంటావా?

సూర: అంటే నేనూ పిచ్చివాణ్ణే అవుతాను.

సూర్యం: అవునుగదా. మరి యెవరో లక్షమంది దాన్ని అంగీకరిస్తారని నాతో వాదిస్తావేం...?

సూర: ఈ తలబిరుసుతనమే నన్ను నిలువునా ఆర్పింది. ఇప్పటికైనా వదిలిపోవేం...?

సూర్యం: పిచ్చివాడా, నే నేనాడో పోయాను. అసలు నీబాధంతా నేను నీదగ్గర లేనని అల్లా మూలమూలకు వొదిగినంత మాత్రంచేత, ముసుగులో మూల్గినంతమాత్రం చేత నాకు దూరం కాలేవు. నన్ను స్మరించుకుంటూ బ్రతకడం నేర్చుకుంటే గాని నీకు శాంతి లేదు.

సూర: ఆగు ఆగు వెళ్ళిపోతావేం?

సూర్యం: నేను వెడితే తిరిగి రాను.

సూర: పోతే పో...

సూర్యం: నేను లేకుండా నువ్వు లేవు.

సూర: నే లేకుండా నువ్వు మాత్రం ఉంటావా?

సూర్యం: తప్పకుండా వుండగలను. కాని నీలాగే సగం సగం బ్రతుకు.

సూర: అయ్యో వెళ్ళిపోయాడు. ఇదిగో విన్నే ఉండు.

సూర్యం: (నవ్వుతాడు) నే నెక్కడా అట్టేసేపుండనని చెప్పలా?—

సూర: ఇదేమిటి చల్లగా వుంది. చలేస్తుంది. హాయిగా కప్పుకుని పడుంటాను.

సూర్యం: అదా అది నా నీడ. చల్లగా స్మరించుకుంటూ వెచ్చగా పడుకో. ★


## అతిమూత్రవ్యాధి వారం రోజులలో నెమ్మదించును

మూత్రములో అధికముగా చక్కెరపోవుట అతిమూత్రవ్యాధిఅంటారు. (Diabetes) ఇది యెంత ఉపద్రవకరమైన వ్యాధిఅంటే, దీని పాలబడినవారు ఆరోజు కారోజు మృత్యువుకు ఆసన్నమౌతుంటారు. దీనికి డాక్టర్లు ఇన్సులిన్ ఇన్జెక్షన్ మాత్రమే కనిపెట్టారు. వాటివల్ల వ్యాధి పూర్తిగా నయం కానేకాదు. ఇన్జెక్షన్ల గుణము వున్నంతకాలము మాత్రం చక్కెర తాత్కాలికంగా నిలిచిపోతుంది. ఈజబ్బు లక్షణాలలో ముఖ్యమైనవి దాహం, ఆకలి, తరచుగా చక్కెరతో మూత్రము బయలు వెడలటము. దురద మొదలైనవి. ఈ వ్యాధి ముదిరితే రాచపుండు, కురుపులు, కంటిపొర ఇతర చిక్కులు సంభవించును. వీనస్ ఛారమ్ ఆధునిక శాస్త్రంలో అద్భుతమైన చికిత్స. దీన్ని వాడటం వల్ల వేనకు వేలమంది మృత్యుముఖంనుండి బయటపడ్డారు. దీన్ని వాడితే రెండవ లేక మూడవ రోజునుండే మూత్రములో చక్కెర తగ్గించి అత్యధికమూత్రము గూడ నివారిస్తుంది. మూడు రోజుల తరువాత మీకు బాగా తేలిక యిస్తుంది. దీనికి పత్యం లేదు. ఇన్జెక్షన్ల అవసరం లేదు. ఇంగ్లీషులో వివరములుగల కరపత్రానికి వ్రాయండి. ఉచితంగా పంపుతాము.

50 బిళ్లల బుడ్డి ఖరీదు రు. 6-12-0 లు

ప్యాకింగు పోస్టేజి ఉచితము

వీనస్ రిసెర్చి లేబరేటరీ,

పోస్టుబాక్సు నం. 587, కలకత్తా (A. P. W)



## కుష్ఠు ★ బొల్లి

సర్వరా మేహపుళ్ళు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. సలహాకు జి. ఎ. రెడ్డి & కో. (రిజిష్టర్డు)

"శాస్త్రాశ్రమము."

గోపాలపురం. తూర్పుగోదావరి.